నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | ఏప్రిల్ 09, 2025 | www.navatelangana.com

రైతులకు అండగా ఉంటాం



నవతెలంగాణ-రామారెడ్డి

రైతులకు అండగా ఉండి, ప్రతి గింజను కొనుగోలు చేసి, రైతు ఖాతాలో డబ్బులు వేయించే బాధ్యత తమదేనని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి రైతులకు భరోసా కల్పించారు. మంగళవారం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అన్నారం గ్రామంలో సొసైటీ డైరెక్టర్ స్వామి గౌడ్ కొనుగోలు కేంద్రాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడవద్దని, ఒకరికి ఒకరం సహకరిస్తూ, ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేసి, రైతులు లబ్ధి పొందేలా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పశుపతి, డైరెక్టర్లు నారాయణరెడ్డి, లక్ష్మా గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు సత్యనారాయణ, రావుఫ్, ఏవో భాను శ్రీ, ఏ ఈ ఓ లు రాకేష్, శ్రీనివాస్, మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీకి యత్నం

- హుండీ పగలకపోవడంతో వెనుదిరిగిన దుండుగులు



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గల రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి యత్నించారు. ఆలయంలో ఉన్న హుండీ పగలకొట్టటానికి ప్రయత్నం చేశారు. ఎంతసేపు ప్రయత్నించిన హుండీ పగలకపోవడంతో దుండగులు పారిపోయారు. మంగళవారం ఉదయం ఆలయం తెరిచి చూడగా హుండీ పగలగొట్టటానికి ప్రయత్నం జరిగి నట్లు గుర్తించిన పూజారి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హుండీ పరిశీలించి హుండీ పగలకపోవడంతో దొంగతనం విఫలమైనట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయంపై దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

విచ్చలవిడిగా కల్తీకల్లు



- కల్లు డిపోలపై నిఘా కరువు
- ధనార్జనే ధ్యేయంగా ఇష్టానుసారంగా తయారీ
- పట్టని ఎక్సైజ్ శాఖ అధికారులు
- 65కు చేరిన బాధితుల సంఖ్య

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని రకాల కల్తీకల్లు, మత్తుమందు, గంజాయి రహిత బాన్సువాడ డివిజన్‌గా మార్చడానికి కృషి చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు ప్రసంగాలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. విక్రయదారులకు ఎక్సైజ్ అధికారుల, రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కల్తీకల్లుతో అమాయక ప్రజలు ఆస్పత్రి పాలై అనారోగ్యానికి గురవుతున్నారు. కల్తీకల్లు విక్రయంతో బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలకు చెందిన సుమారు 80 మంది అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. ప్రస్తుతం నేడు 65 మంది బాన్సువాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందు తుండగా ఐదుగురి పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇందులో ఇద్దరి పరిస్థితి మరింత విషాదంగా మారడంతో హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం.

కల్తీ కల్లుకు కేరాఫ్ దుర్కి

బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్ మండలంలో దుర్కి గ్రామం నుంచి చాలా గ్రామాలకు కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పొద్దంతా పని చేసి అలసిన కష్ట జీవులు అలసటను అధిగమించేందుకు కల్లు తాగుతుంటారు. దీనిని అదునుగా భావిస్తున్న పలువురు కల్లు వ్యాపారు లు మత్తు పదార్థాలతో కృత్రిమ కల్లును తయారు చేస్తూ ప్రజలకు అంటగడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీకల్లుకు యువకులు, కూలీలు బానిసలవుతున్నారు. ప్రధానంగా ఎంతో మంది యువకులు కల్తీ కల్లు బారిన పడుతున్నారు. తెలిసీ తెలియని వయసులో కల్లు తాగడం అలవాటుకు చేసు కొని మత్తుకు బానిసలువుతున్నారు.

కల్లు డిపోలపై నిఘా కరువు

బాన్సువాడ ఎక్సైజ్ సర్కిల్ డివిజన్ పరిధిలో ఉన్న కల్లు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువవుతోంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాల అధికారులు కల్లు దుకాణాల్లో జోరుగా కల్తీకల్లు విక్రయాలు సాగు తున్నా మామూలు గానే తీసుకుంటున్నారు. ఎక్సైజ్ నిఘా విభాగం అధికారులు ఎక్కడి నుంచో వచ్చి దాడులు చేస్తున్న సమయంలో కల్లు దుకాణాల్లో క్లోరోహైడ్రేట్, అల్పజోలం వంటి మత్తు పదార్థాలు లభ్యమవుతుండడం స్థానిక సర్కిల్ ఎక్సైజ్ పోలీసుల పనితీరుకు నిదర్శనం. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు సర్కిల్ కార్యాలయాల అధికారులను, సిబ్బందిని అలర్ట్ చేసి కల్లు దుకాణాలపై ఎప్పటికప్పుడు దాడులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.

ధనార్జనే ధ్యేయంగా..

బాన్సువాడ ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని ఈత చెట్లు తాటి చెట్లు ఉన్నప్పటికీ కల్లు గీసే కార్మికులకు లైసెన్సులు ఇవ్వకుండా, కనీసం చెట్టు ఎక్కి గీత గేయం నాయకులకు లైసెన్స్ ఇవ్వడంతో గ్రామాల్లో దర్జాగా నాయకులు ముస్తేదారులుగా మారి కల్తీకల్లు తయారుచేసి అమాయక ప్రజలను కల్తీ కళ్ళు బానిసగా మారుస్తున్నారు. మండలంలో కొందరు తాటి, ఈత చెట్ల నుంచి కల్లును తీసి కల్లులో నీళ్ల కలుపుతూ విక్రయిస్తున్నారు. కానీ కొందరు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా చెట్ల నుంచి గీసిన కొద్దిపాటి కల్లును మత్తు పదార్థాలతో కల్తీ చేస్తూ విక్రయిస్తున్నారు. బాన్సువాడ డివిజన్‌లో కల్తీ వ్యాపారులు కొంతకాలం పాటు తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ జోరుగానే సాగుతోంది. గతంలో కల్తీకల్లులో ప్రధానంగా వాడే మత్తు పదార్థాల సరఫరాపై నిఘా పెట్టి దాడులు నిర్వహించారు. అప్పట్లో కల్తీకల్లులో కలిపే మత్తు మందులను సరఫరా చేసే వారిని ఎక్సైజ్ పోలీ సులు పట్టుకొని పెద్దమొత్తం లోనే ముడి సరుకులను స్వాధీనం చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో కొద్దిరోజుల పాటు కల్తీ కల్లువ్యాపారం తగ్గింది. కళ్ళు ముస్తేదారులకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడం, బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరును ఆసరాగా చేసుకుని కల్లు ముస్తేదారులు నాసిరకం మత్తుమందులు తీసుకొస్తూ కూలి పని చేస్తే గాని డొక్కా అడని కూలీలకు కల్తీకల్లు విక్రయాలు చేస్తూ డబ్బు సంపాదిస్తున్నారు. కల్తీ కళ్ళు విక్రయదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండలు ఎక్సైజ్ అధికారుల మద్దతు ఉండడం ఉండడంతో కేసుల నుండి తప్పించుకుని తిరుగుతున్నారు. గ్రామీణ ప్రాంత అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీకల్లు మాఫియా పై కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

కల్తీకల్లు విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కల్తీకల్లు బాధితులను పరామర్శించిన పోచారం



నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో ఎవరైనా కల్తీకల్లు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పార్టీలు ముఖ్యం కాదు అమాయక ప్రజలు ఆరోగ్యం ముఖ్యమని ఎంతటి వారైనా సరే కేసులు నమోదు చేయాలని ఎక్సైజ్ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. కల్తీకల్లు తాగి అస్వస్థతకు గురై బాన్సువాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంగళవారం రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్, బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయితో కలిసి పరామర్శించారు. సోమవారం బీర్కూర్ మండలంలోని దామరంచ, నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్, అంకోల్ తండా, దుర్కి గ్రామాలకు దుర్కి కల్లు డిపో నుంచి ఈ గ్రామాలకు కల్లు సరఫరా కావడంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వ్యవసాయ పనులు ముగించుకుని వచ్చి కల్లు తాగిన అరగంటలోనే అస్వస్థతకు గురి కావడంతో బాన్సువాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కల్తీకల్లుతో ప్రజలు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం తెలియగానే స్థానిక నేతలకు పంపించి వివరాలు తెలుసుకున్నట్టు తెలిపారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ సమస్య తెలియగానే చాకచక్యంగా స్పందిస్తూ అప్రమత్తమవుతూ స్థానిక డాక్టర్లతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య వివరాలను తెలుసుకుంటూ సేవలందించారని అభినందించారు. స్వచ్ఛమైన కల్లు తాగడంతో ఎంత ప్రయోజనం ఉందో.. కల్తీకల్లు తాగడం వల్ల అంతే ప్రమాదం ఉందని అన్నారు. కొందరు చెట్లు ఎక్కి కల్లు గీసే చేతగాక మత్తు మందులతో కృత్రిమ కల్లు తయారు చేసి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ కల్లు తాగిన వారు మానసిక విక్షేపం కోల్పోయి పిచ్చిగా ప్రవర్తిస్తారని, మెడ తిమ్మిర్లు, చేతులు వణకడం, తలవెనక్కి వాలడం, నాలుక బయటకు రావడం, నత్తి, శరీరంలో చలనం లేకపోవడంతో సమస్య తీవ్రమైతే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి సమస్యలు బాన్సువాడ నియోజకవర్గం పార్టీలకు అతీతంగా కలిసి మెలిసి ఉండి సమస్య పరిష్కరించే విధంగా ఇక్కడి ప్రజలు ఉంటారని ఎవరు ఇలాంటి తప్పులను సహించరని అన్నారు. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించాల్సిందే అన్నారు. ఘటనకు జరిగిన పూర్తి వివరాలు సేకరించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశించారు. వీరి వెంట అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

65కు చేరిన కల్తీకల్లు బాధితులు

- ప్రయివేటు ఆస్పత్రుల్లో చేరిన మరింతమంది
- దుర్కి కల్లు డిపో సీజ్



వివరాలు మెయిన్‌లో..

సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్రం

- గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయ్
- పెంచిన ధరలు వెనక్కు తీసుకోవాలి : సీపీఐ(ఎం) డిమాండ్



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇది వరకే నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యులపై తీవ్ర ప్రభావం చూపుతున్న వేళ.. ప్రస్తుతం వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు వల్ల సామాన్యుల నడ్డి విరుస్తుందని కేంద్రం తీరును సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఖండించింది. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసింది. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు మాట్లాడుతూ వంట గ్యాస్ ధరను 50 రూపాయలు, పెట్రోల్ డీజిల్ ధరలను లీటర్‌కు రెండు రూపాయల చొప్పున పెంచి నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటే విధంగా తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు తగ్గిపోయి పేదరికం పెరిగిందని, నిరుద్యోగం పెరుగుతుందని దాన్ని అరికట్టడానికి ఉపాధి అవకాశాలను పెంచాల్సిన కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఆదాని.. అంబానీ లాంటి పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేసే విధంగా పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచిందని విమర్శించారు. ప్రజలు తమ కనీస అవసరాలను తీర్చుకోలేక ఆర్థికంగా చితికిపోయి ఆకలి చావులు పెరుగుతున్నాయని అన్నారు. నరేంద్ర మోడీ విధానాలు బాయిర్ బడాయి , అండర్ లడాయి అన్న చందంగా మారిందని పది సంవత్సరాల కాలంలో దేశంలో ఎప్పుడూ లేనంతగా నిత్యావసర సరుకుల ధరలు పెరగటంతో పాటు పేదరికం నిరుద్యోగం పెరిగిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలను ఆదుకోవటానికి ఉపాధి అవకాశాలను పెంచడంతోపాటు నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయాలని అంతవరకు పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వం ప్రజా తిరస్కరణకు గురికావలసి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నాయకులు శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గండితాండా గ్రామానికి చెందిన విస్లావత్ నరేందర్ (43) చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు ఎస్ హెచ్ ఓ మనోజ్ కుమార్ మంగళవారం తెలిపారు. నరేందర్ రోజు వారి లాగే పొలం వద్ద ఉన్న బర్లకు నీళ్ల పట్టేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించనట్టు తెలిపారు.

వీడీసీ ముసుగులో అరాచకాలు, దౌర్జన్యాలు

- వీడీసీలపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి
- కలెక్టరేట్‌కు వచ్చిన తాళ్లరాంపూర్ గౌడకులస్తులు
- ఆలయంలో పూజలకు సైతం అడ్డగిస్తున్నట్టు వాపోత



సీపీ కార్యాలయానికి తరలివచ్చిన గౌడకులస్తులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

గ్రామంలో కల్లు విక్రయిస్తున్నందుకు వీడీసీకి లక్షల్లో డబ్బులు కట్టాలని హుకుం జారీ చేశారని, అంతకట్టలేమని మొరపెట్టుకుంటే తమను బహిష్కరించి కల్లు విక్రయాలపై ఆంక్షలు విధించి తమ పొట్టకొడుతున్నారని ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామ గౌడ కులస్తులు వాపో యారు. గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ)ల పేరిట అందులో ఉన్న సభ్యులు చేసే అరాచకాలు, దౌర్జన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళ వారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు పెద్ద సంఖ్యలో గౌడ కులస్తులు చేరుకొని నిరసన చేపట్టారు. అనంతరం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఆగస్టు 16న తాళ్లరాంపూర్ గ్రామ అభివృద్ధి కమిటి వారు కల్లు విక్రయాల విషయమై లక్షల్లో డబ్బులు డిమాండ్ చేశారని తెలిపారు. అంత మొత్తంలో డబ్బులు కట్టడం సాధ్యం కాదని తాము చెప్పడంతో గ్రామ అభివృద్ధి కమిటి వారు ఎట్టి పరిస్థితుల్లో తాము చెప్పినంత డబ్బులు చెల్లించాల్సిందేనని లేకుంటే కల్లు అడ్తల్ విధిస్తామని చెప్పి కల్లు అడ్తాల్ విధించినట్టు తెలిపారు. దీంతో సుమారు 8 నెలలుగా గ్రామంలో ప్రజలు ఎవరు కల్లు తాగడం లేదని దీంతో గౌడ కులస్తులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతునట్టు వాపోయారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి తమదరని, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కల్లు తాగాడానికి వస్తే కల్లు పోస్తున్నామనీ తెలిపారు.

కాగా తాటిచెట్ల విషయంలో నెలకొన్న వివాదం ఆలయానికి చేరిందనీ అన్నారు. గౌడ కులానికి చెందిన మహిళలు శ్రీరామనవమి సందర్భంగా కుంకుమార్చన చేసేందుకు ఆలయానికి వెళ్తే వీడీసీ కఠినంగా వ్యవహరించి పూజకు వచ్చిన మహిళలు పూజలు చేయకుండా అడ్డుకున్నట్టు తెలిపారు. పూజలో పాల్గొనేందుకు గ్రామానికి చెందిన అనేక మంది మహిళలు మంగళహారతులతో వెళ్లారని, గౌడ సంఘానికి చెందిన మహిళలు కూడా హాజరు కాగా.. వారు వెళ్లిపోయేవరకూ పూజా కార్యక్రమం మొదలుపెట్టేదీ లేదని స్థానిక పురోహితుడి ద్వారా వీడీసీ సభ్యులు చెప్పించారని తెలిపారు. అయితే మహిళలు అలాగే కూర్చుండగా పూజను ఆరంభించ లేదు. చేసేది లేక గౌడ సంఘం మహిళలు గుడి నుంచి వెనుదిరిగారనీ తెలిపారు. గ్రామంలో ఆలయ నిర్మాణం నుంచి ప్రతి ఏటా శ్రీరామనవమికి ముందు నిర్వహించే కుంకుమ పూజలో తాము ఆనవాయితీగా పాల్గొంటున్నామని మహిళలు వెల్లడించారు. ఆలయంలో గౌడ కులానికి చెందిన మహిళలను అవమానించారని తెలిపారు. చట్టవిరుద్ధంగా గ్రామంలో అరాచకాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న వీడీసీలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పలు పాన్‌షాప్‌లలో, హాస్టళ్లల్లో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు డాగ్‌స్క్వాడ్ బృందం నగరంలోని అనుమానిత పాన్‌షాప్‌లపై మంగళ వారం తనిఖీలు చేపట్టింది. తనిఖీలలో భాగంగా ఒక్కసారిగా పాన్ షాప్ నిర్వాహకులు ఉలిక్క పడ్డారు. ఎన్నడూ లేని విధంగా డాగ్‌స్క్వాడ్‌తో గంజాయి అమ్ముతున్నారా లేదా అనే కోణంలో దర్యాప్తు చేస్తూ పాన్ షాప్ లో వద్ద, పాన్ షాప్ లోపల తనిఖీలు చేయించారు. నగరంలోని పలు ప్రాంతాలలో ఈ తనిఖలు డాగ్ స్క్వాడ్ ద్వారా జరుగుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అనంతరం పలు హాస్టళ్లల్లో సైతం తనిఖీలు చేపట్టారు. నిషేధిత మత్తుపదార్థాలు ఎవరైనా సేవిస్తున్నారా అని తనిఖీలు నిర్వహించారు.

ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

- ఎప్పటికప్పుడు మిల్లులకు చేర్చాలి : కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-ధర్పల్లి/సిరికొండ



కొనుగోళ్ల తీరుపై ఆరా తీస్తున్న కలెక్టర్

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ధర్పల్లి మండలం హొన్నాజీపేట్, ధర్పల్లి, సిరికొండ మండలం చిన్నవాల్గోట్ గ్రామాలలో ఐకేపీ మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోజువారీగా ఎంత ధాన్యం సేకరిస్తున్నారు, రైస్ మిల్లులకు ఎన్ని లోడ్‌ల లారీలు వెళ్తున్నాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా, తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలీపర్లు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోయే అవకాశం ఉన్నందున జాప్యానికి తావు లేకుండా కొనుగోళ్లను వేగంగా చేపట్టాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచాలని, ధాన్యం రవాణాకు సరిపడా లారీలను సమకూరుస్తామని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, వీటిలో 250 వరకు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణ కోసం వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో ఈ సీజన్ లో ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీసీఓ ఎస్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులను ప్రోత్సహించాలి

సిరికొండ : ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సిరికొండ మండలం చిన్నవాల్గోట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు.

అధికారులు ఇవ్వట్లేదని డబుల్ ఇండ్లల్లోకి గృహప్రవేశం

- పేదలను సముదాయించి ఖాళీ చేయించిన అధికారులు

నవతెలంగాణ -ధర్పల్లి



పేదలతో మాట్లాడుతున్న అధికారులు

ధర్పల్లి మండల కేంద్రంలో గత ప్రభుత్వం కట్టిన 48 డబుల్ బెడ్ రూంల నిర్మాణాలు పూర్తయినా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కొద్దిపాటి పనులు, విద్యుత్ సౌకర్యం , కిటికీలు, నీటి సౌకర్యం లాంటి సౌకర్యాలు కల్పించలేదు. వాటిని పూర్తి చేసి ఇండ్లు అందజేయాలని పలుమార్లు పేదలు అధికారులకు మొరపెట్టుకున్నా వినిపించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. పలువురు పేదలు మంగళవారం డబుల్ ఇండ్లల్లోకి మకాం మార్చారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ బండారి మాలతీ, సిఐ భిక్షపతి, ఎస్‌ఐలు తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన డబుల్ బెడ్ రూముల వద్దకు వెళ్లి పేదలను సముదా యించారు. సౌకర్యాలు లేని వాటిలో ఉండటంతో ఇబ్బందులు వస్తాయని తాము ఇదివరకే నిరుపయోగంగా ఉన్న ఇండ్ల గురించి ఉన్నత అధికారులకు నివేదికలు పంపించినట్టు తెలిపారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవలని, వాటిని పరిశీలించి విచారణ చేసి లాటరీ పద్దతిలో ఇండ్లు అందజేస్తామని అన్నారు.

అధికారులతో మాట్లాడి వాటిల్లో ఉన్న సమస్యలను పరిష్కరించిన అనంతరం, నిరు పేదలైన వారికీ అందిస్తామని చెప్పడంతో పేదలు వెనుతిరిగారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, రామకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ , గ్రామా నిరుపేదలు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న ఎస్ఎన్ఎస్ సభ్యులు

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో గిరిరాజ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ విభాగం-5 అధికారి యం.దస్తప్ప ఆధ్వర్యంలో వారం రోజుల పాటుగా ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్టు, అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సన్‌ప్రైస్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య పరీక్షలు గ్రామ ప్రజలకు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ముఖ్యంగా బీపీ, షుగర్, ఆక్సిజన్, మొదలైన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి యం.దస్తప్ప, విడిసి సభ్యులు, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి వరకు ఒపెన్.. వ్యాపారికి రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాపార సమయం దాటిన తరువాత కూడా తెరిచి ఉంచి వ్యాపారం చేసిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి రెండు రోజుల జైలుకు పంపించినట్లు ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి మంగళవారం తెలిపారు. ఎస్‌హెచ్ఓ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 6న వ్యాపార సమయం దాటిన తరువాత కూడా తెరిచి ఉంచి వ్యాపారం చేసిన శివ శక్తి ఐస్ క్రీం షాప్ దేవి రోడ్డు యజమానిని సువాక్ రమేష్‌ను మంగళవారం స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి నిజామాబాద్ నూర్జహాన్ ముందర ప్రవేశ పెట్టగా రెండు రోజుల జైలు శిక్షను విధించారని తెలిపారు. దాంతో వ్యక్తిని జిల్లా జైలుకు తరలించామన్నారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో రఘుపతి మాట్లాడుతూ.. ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో సమయానికి మించి వ్యాపార సముదాయాలు తెరిచి ఉంచితే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించి సమయం వరకు మాత్రమే వ్యాపార సముదాయాలను తెరిచి ఉంచాలని సమయం దాటితే చర్యలు తప్పవన్నారు.

నగర పారిశుధ్యంపై దృష్టి పెట్టండి

• అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగర పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం నాందేవ్‌వాడ, హమాల్‌వాడి 35, 36వ డివిజన్‌లో ధన్‌పాల్ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. నగరంలో డ్రైనేజీ సమస్య కీలకంగా మారిందని మున్సిపల్ సిబ్బంది నిత్యం డ్రైనేజీ పూడికలు తీయాల్సిన అవసరం ఉన్న చోట డ్రైనేజీ కాలువలు పున్ణనిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇందూర్ కార్పొరేషన్‌ను పారిశుధ్యంలో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టే విధంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. నగరంలో వీధి దీపాల కొరత పెద్దమొత్తంలో ఉందని, వీలైనంత త్వరగా నగరంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చారు. నాందేవ్‌వాడ, హమాల్‌వాడి 35, 36వ డివిజన్లో ఉన్న పట్టణ పకృతి వనాలు అధ్వానమైన స్థితిలో ఉన్నాయని, వాటిని సుందరీకరణ చేసి పార్క్ నిర్మాణం చేసి నగర వాసులకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని సూచించారు. నగర వాసులకు మౌలిక సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ మురళి మోహన్‌రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ జయకుమార్, డిప్యూటీ ఈఈ సుదర్శన్‌రెడ్డి, షాజీద్ అలీ, ఏఈ పావని, కార్పొరేటర్స్ ఎర్రం సుధీర్, మాస్టర్ శంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధర్నాకు తరలిన నిజామాబాద్ న్యూడెమోక్రసీ నాయకులు



హైదరాబాద్‌కు చేరుకున్న న్యూడెమోక్రసీ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఛత్తీస్‌ఘడ్‌లో ఆదివాసి జాతిపై ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నాకు నిజామాబాద్ డివిజన్ న్యూడెమోక్రసీ, ప్రజాసంఘాల నాయకులు వేల్పూర్ భూమయ్య, దేశెట్టి సాయిరెడ్డి, శివకుమార్, జన్నారపు రాజేశ్వర్, భారతి, గంగన్న, సాయికిరణ్ తదితరులు వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవులను అటవీ సంపాదన కట్టబెట్టే ఒప్పందాలను చేస్తున్నారని వాటిని వెంటనే విరమించుకోవాలని, అడవుల్లో అపారమైన ఖనిజ సంపదను, ఖనిజ నిక్షేపాలను రక్షించడం ద్వారానే తమ జీవిత మనుగడ ఆధారపడి ఉందని అటవీ సంపదను రక్షించుకోవడానికి పోరాడుతున్న అడవి బిడ్డలకు కొండంత అండగా ప్రభుత్వాలు నిలవాలని, ఆదివాసిలపై ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఫిర్యాదులు వస్తే తప్పా.. ప్రైవేట్ ఆస్పత్రుల్లో తనిఖీలు చేపట్టరా..?



మాట్లాడుతున్న బాధితుల సమితి నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఫిర్యాదులు వస్తే తప్ప ప్రైవేట్ ఆస్పత్రులలో తనిఖీలు చేపట్టరా..? అంటూ ప్రైవేట్ హాస్పిటల్ బాధితుల సమితి ప్రశ్నించింది. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాధితుల సమితి నాయకులు తిరుపతి హనుమాన్లు(బుజ్జి) మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో హాస్పిటల్స్ మాఫియా తీరు మితిమీరుతోందని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కన్నెత్తి కూడా ప్రైవేట్ హాస్పిటల్ వైపు చూడడం లేదని ఆయన విమర్శించారు. గతంలో విజయ హాస్పిటల్‌లో ఒక మహిళకు డాక్టర్ లేకుండానే కాంపౌండర్ టెస్టులు రాసిన సంగతి తెలిసిందేనని గుర్తుచేశారు. కాంపౌండర్లే ఒక్కో రోగి వద్ద ఓపి రూ.350కిపైగా వసూలు చేస్తూ టెస్టులు రాస్తూ వైద్యం అందిస్తున్నారని వైద్యారోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు అందిందని, దాంతో వెంటనే ఆస్పత్రిలో తనిఖీలు చేపట్టారని తెలిపారు. ఫిర్యాదులు వస్తే తప్ప ప్రైవేట్ ఆస్పత్రులలో తనిఖీలు చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి ప్రైవేట్ ఆస్పత్రుల మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీకాంత్, ఈర్ల రాజ్ గణేష్, ఆజగిరి రాకేష్, నల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఉషు పోటీల్లో కేర్ విద్యార్థికి కాంస్య పతకం



విద్యార్థిని సన్మానిస్తున్న కేర్ కళాశాల బృందం

నవతెలంగాణ-కంఠేశ్వర్

గత మార్చి 24వ తేదీ నుంచి 28 వరకు ఛత్తీస్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్‌లో జాతీయ ఉషు అసోసియేషన్ వారు నిర్వహించిన పోటీల్లో తెలంగాణ తరఫున సీనియర్ స్థాయి పోటీల్లో కాంస్య పథకాన్ని సాధించిన కేర్ డిగ్రీ కళాశాల విద్యార్థి బిలాల్‌ను కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్, ప్రిన్సిపాల్ బాలకృష్ణ మంగళవారం సన్మానించారు. కేర్ డిగ్రీ కళాశాల క్రీడలకు ఎప్పుడు పట్టుబొమ్మగా ఉండి క్రీడాకారులను ప్రోత్సహించడంలో కేర్ డిగ్రీ కళాశాల ఎప్పుడు ముందుంటుందని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ అన్నారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు వివిధ రూపాల్లో సహాయ సహకారాలు కూడా తాము అందిస్తున్నట్టు తెలిపారు. తనకు వెన్నంటే ఉంటూ ప్రోత్సహించిన కళాశాల యజమానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్‌తో పాటు ప్రిన్సిపాల్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నరేష్, కళాశాల ప్రతినిధులు కొయ్యాడా శంకర్, సందేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

9న శ్రీ ఆదినాథ స్వామి కళ్యాణం

• 12న రథోత్సవం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో ఈనెల 9న శ్రీ ఆదినాథ స్వామి కళ్యాణం 12న రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ ఆదినాథ స్వామి దేవాలయం గత 400 సంవత్సరాల క్రితం నిర్మింపబడియున్నదని, ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా శ్రీ ఆదినాథ స్వామివారి పాంచ వికా కార్యక్రమాలను ఈ నెల 8 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ఫాసిస్టు విధానాలను నిరసించండి

• కార్మిక, రైతాంగ, ప్రజా సమస్యలను మోడీ ప్రభుత్వం పరిష్కరించాలి
• సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా డిమాండ్



ధర్నాలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ఫాసిస్టు విధానాలను నిరసించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా డిమాండ్ చేసింది. కార్మిక, రైతాంగ, ప్రజా సమస్యలను మోడీ ప్రభుత్వం పరిష్కరించాలని కోరింది. మోడీ ప్రభుత్వం బీజేపీ, ఆర్ఎస్ఎస్ అవలంబిస్తున్న ఫాసిస్టు విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జాతీయ కమిటీ పిలుపు మేరకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద ధర్నాను చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ రూరల్ కార్యదర్శి వి.ప్రభాకర్ మాట్లాడుతూ.. మన దేశ కార్మికవర్గం భద్రతకోసం, మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే, మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ, రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతున్నారన్నారు. సమగ్ర వ్యవసాయ, కార్మిక చట్టాల కోసం వ్యవసాయ కార్మికులు, భూమిలేని పేద రైతులు భూమి కోసం, ఆదివాసీలు, అటవీ హక్కుల చట్టం 2006 అమలు కోసం జల్ జంగల్-జమీన్' రక్షణ కోసం పోరాడుతున్నారన్నారు. సామాజిక వివక్షత, అణచివేతకు లోనైన వర్గాలు సమాజంలో సరైన, గౌరవప్రదమైన స్థానం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్నారన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, పి.రామకృష్ణ, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి.దేవరాం, జిల్లా నాయకులు ఎం.ముత్తెన్న, బోధన్ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్, నిజామాబాద్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు కే.గంగాధర్, సీహెచ్ సాయన్న, బి.మల్లేష్, సత్తెక్క, డి.కిషన్, బి.మురళి, జీ.కిషన్, ఆర్.రమేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఆర్థిక సహాయం చెక్కులు అందజేత



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకోత్తూర్ గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కృషితో మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన లక్ష్మ రాధాకు రూ.21వేలు, బి.వీణకు రూ.54వేల ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చెక్కులను మంజూరు చేయించారు. ఆ చెక్కులను స్థానిక బిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెడ్డు కిరిటి, నాయకులు నోముల నరేందర్‌రెడ్డి, బక్కూరి గోపి, తెడ్డు రాజన్న, గడ్డం భాస్కర్, కట్ట చిరంజీవి, వెంకటేష్, రాజన్న, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'మానాల' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో మానాల మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కోసి వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరఫున మానాల మోహన్ రెడ్డికి సుంకెట రవి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె అంజమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, కిషన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్, మండల కోశాధికారి నూకల బుచ్చి మల్లయ్య, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ సుంకట శ్రీనివాస్, ఉట్నూరి ప్రదీప్, మండల పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ కౌడ శైలేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, సింగిరెడ్డి శేఖర్, సల్లూరు గణేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

• న్యాయవాదిపై దాడికి నిరసనగా..



మాట్లాడుతున్న జగన్మోహన్‌గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

హైదరాబాద్ నాంపల్లి కోర్ట్ బార్ అసోసియేషన్ న్యాయవాది మొహమ్మద్ ముత్తభ అలీపై దాడిని నిరసిస్తూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినట్లు బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ తెలిపారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో న్యాయవాది మహమ్మద్ ముత్తబా అలీపై దుండగులు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాడులకు నిరసనగా తమ విధులను బహిష్కరించి న్యాయస్థానాలలో విధులను దూరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. న్యాయవాది ముత్తబ్బ అలి దాడి చేసిన హంతకులను చట్టం ముందు దోషులుగా నిలబెట్టి కఠినంగా శిక్షించాలని జగన్ కోరారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు హంతక ముఠాలచే హత్యలు దాడులకు గురికావడం ఆవేదన కలిగిస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హత్యల దాడుల పరంపర ఆగాలంటే న్యాయవాదుల ప్రత్యేక రక్షణ చట్టం సమగ్రంగా తయారు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర డిజిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని న్యాయవాదుల వృత్తి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం ఆమోదించడానికి అన్ని రాజకీయ పార్టీలు అంగీకరించి చట్టరూపం సహకరించాలని జగన్ కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్‌రావ్, ఉపాధ్యక్షులు పెండం రాజు, సంయుక్త కార్యదర్శి దొంన్పాల్ సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, న్యాయవాదులు అయ్యూబ్ విఘ్నేష్, పడిగేల వెంకటేశ్వర్, బిట్లా రవి, శ్రీధర్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన పడకంటి రాముకు సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ యువ వ్యాపారవేత్త ప్రముఖ అమెరికా విశ్వవిద్యాలయం నుంచి సోషల్ వర్క్‌లో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా డాక్టర్స్ కాలనీ సభ్యులు కోటేశ్వరరావు, కిషన్ రావు, రాములు, భరణి క్రిష్ణ, శివ, మహేందర్, లక్ష్మణ్ నాయక్, గంగాధర్ రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సాయన్న, పోలీస్ డిపార్ట్‌మెంట్ మిత్రులు, జిమ్‌కోచ్ సంపత్, బాక్సింగ్ క్రీడాకారులు ఎస్‌బి గార్మెంట్స్ వ్యాపారి శభాస్, మరికొందరు మిత్రులు పడకంటి రాము ఇంటివద్ద కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించి అభినందించారు. తమ తోటి మిత్రుడికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ స్వయం పరిపాలన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుగా తేజశ్రీ వ్యవహరించగా ఉపాధ్యాయులుగా అనన్య నిత్యశ్రీ, రిషిక, వాణి, మహిత, రుతిక, రోవిన, అవంతిక, దివ్య, మాన్య వన్షిత, ఆదిత్య, శ్రీజిత్, కే మహిత వ్యవహరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా పాఠశాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరించడం పట్ల విద్యార్థులు తమ సంతోషం వ్యక్తం చేశారు. తమ తోటి విద్యార్థులకు తాము ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేయడం తమకెంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు అంజాద్ సుల్తాన్, పసుపుల ప్రసాద్, విద్యా వాలంటీర్లు పరశురాం, నిఖిత, సంధ్య సుప్రియ, నగ్మా, సంజన, తదితరులు పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్, షీటీంపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఎంశ్రీలో భాగంగా గర్ల్‌చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్, షీటీంపై సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుళ్లు విగ్నేష్, సుమతి విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. పాఠశాలలో ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా.. ఈవ్ టీజింగ్ చేసినా షీటీంకు సమాచారం ఇవ్వాలని విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థినీలు, ఉద్యోగినీలు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినీలు, మహిళలు అత్యవసర సమయంలో షీటీం నెంబర్ 8712659795కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా షీటీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని విద్యార్థినిలకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఎస్.ఆంధ్రయ్య, మహిళ ఉపాధ్యాయునీలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

• బాల్కొండ ఎస్ఐ నరేష్



ఉచిత అంబలి పంపిణీ చేస్తున్న ఎస్ఐ నరేష్

నవతెలంగాణ-బాల్కొండ

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని బాల్కొండ ఎస్ఐ బి.నరేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కిసాన్‌నగర్‌లో గల లయన్స్ క్లబ్ భవనం వద్ద లయన్స్ క్లబ్ బాల్కొండ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం, అంబలి పంపిణీ కార్యక్రమాలను ఎస్ఐ ప్రశంసించారు. వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి రెండు నెలల పాటు ఉచితంగా అంబలి పంపిణీ చేస్తామని లయన్స్ సభ్యులు తెలిపారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం, జ్ఞాన సాగర్‌రెడ్డి, దినేష్ పటేల్, సభ్యులు జీవన్, వంశీరెడ్డి, డాక్టర్ ప్రవల్లిక, జలాల్‌పూర్ మాజీ సర్పంచ్ జక్కగంగారాం, ఇత్వార్‌పేట్ మాజీ సర్పంచ్ గంగారాం పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని భవితా కేంద్రంలో మండల విద్యాధికారి ఆనందరావు ఫిజియోథెరపీ శిబిరాన్ని మంగళవారం పరిశీలించారు. వైద్యులు వెంకటస్వామి దివ్యాంగ విద్యార్థులకు ఆరోగ్యం 100% మెరుగుపడేలా ఫిజియోథెరపీ నిర్వహించారు. దివ్యాంగులకు ప్రతిరోజు ఇంటి వద్ద వ్యాయామం చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, లక్ష్మణ్, ఐ.ఇ.ఆర్.పి సృజన, సి ఆర్ పి మహమ్మద్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యులు

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యునికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

లయన్స్‌క్లబ్ నవనాథపురం ఆధ్వర్యంలో క్లినిక్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లాయర్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డితో కేక్ కటింగ్ చేయించి ఘనంగా మంగళవారం సన్మానించారు. చార్టర్ మెంబర్‌గా లయన్స్‌క్లబ్‌లో ముఖ్యపాత్ర వహించినటువంటి డాక్టర్‌ను సన్మానించి, సభ్యులందరూ గౌరవంగా భావించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చెరుకు పృథ్వీరాజ్, కోశాధికారి నారాయణ గౌడ్, రఫీ గోహర్, సుధీర్ బాబు, రాక్షి రమేష్, అంబల్ల తిరుపతి, శశిధర్ రెడ్డి, విజయానంద్, శ్రీహరి నారాయణ పాల్గొన్నారు.



వైద్యున్ని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

హామీలను నెరవేర్చాలి

- ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

నవతెలంగాణ-రాజంపేట్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల ంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్వో సతీష్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రేణుక, గోదావరి, సత్యవతి, లక్ష్మి, రాధా, షబానా బేగం, ఫర్జానా బేగం, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని ఆయా గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు ఆశా కార్యకర్తలు ఓఆర్ఎస్ ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వైద్యశాఖ ఆదేశాల మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్టు మెడికల్ అధికారి యేమిమా తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 7,8 నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ పరీక్షల నిమిత్తం 102 అంబులెన్స్‌లో తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెడికల్ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు భారతి, సంగీత, ఇందిరా, సవిత, సంతోషి, తదితరులు ఉన్నారు.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ విస్తృత ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమాలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు విస్తృతంగా చేపట్టారు. మంగళవారం మండలంలోని ఖరగ్, చిన్న తడగూర్, పెద్ద తడగూర్, అంతాపూర్, సోమూర్, రాచూర్ గ్రామాల్లో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షణ కొరకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుమంతు యాదవ్, సీనియర్ నాయకులు హనుమాన్లు స్వామి, మిర్జాపూర్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ రామ్ పటేల్, పాల్గొన్నారు

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇసన్నపల్లిలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు మంగళవారం నిర్వహించారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం, సిబ్బంది లక్ష్మణ్, నాగరాజు, పూజారులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్షోత్సవాలలో చిన్నారులకు కంటి పరీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి సెక్టర్‌లోని పలు అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు బరువులు తీయడం, ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ భుజంగారెడ్డి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె డాక్టర్ ఆసియా బేగం ఐ స్పెషలిస్ట్, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో బడిబాట

నవతెలంగాణ-ముప్కాల్

మండల ంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళ వారం ఉదయం స్థానిక గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో పాటు గ్రామంలో ఇంటింటా కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 'బడిబాట' కార్యక్రమం చేపట్టారు. గ్రామస్థుల నుంచి మంచి స్పందన వచ్చినట్టు తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపుతామని అనడం పట్ల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి శ్రీనివాస్, అనికేశ్ రఘు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలలతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని ముత్యంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి ముత్తన్న మంగళ వారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఎం అనిల్ కుమార్, రైతులు, సీసీలు, వీఓలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంల ప్రత్యేకాధికారి ముత్తన్న

గోపాల్‌పేట్ ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ

- రూ.33 లక్షలతో మరమ్మతు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని గోపాల్‌పేట్ ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ రానుంది. మండలంలోని గోపాల్‌పేట్‌ట్ ఆర్టీసీ బస్టాండ్ 33 సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోలేదు. మరమ్మత్తులు చేయకపోవడంతో బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. కూర్చోవడానికి బల్లలు లేక ప్రయాణికులు చెట్ల కింద పడికాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. బస్టాండ్‌లో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులకు ఏ బస్సు ఎటు వెళు ..ందో.. ఏ బస్సు ఎప్పుడు వస్తుందో.. తెలియని పరిస్థితి ఏర్పడింది.



ఎమ్మెల్యే చొరవతో నిధులు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్

ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చొరవతో రూ.33 లక్షల రెనోవేషన్ వర్క్ మంజూరైనట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్ తెలిపారు. బోధన్ నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు గోపాల్పేట్ మీదుగా హైదరాబాద్ వెళ్లడం జరుగుతుంది. ప్రధాన రహదారి జాతీయ రహదారిగా మారడంతో మరిన్ని రాకపోకలు పెరిగే అవకాశముంది. ఈ విషయంపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు విడుదల చేశారు.

ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రాజు
- ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవం సంబరాలు

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సూచించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన, ఉచిత సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయ మన్నారు. డిఇఓ రాజును ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థుల నాట్య ప్రదర్శనలు, కరాటే విన్యాసాలు, పిరమిడ్ విన్యాసాలు చూపరులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిఎల్‌పిఓ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎమ్మార్వో శివ ప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి, ఎంఈఓ రాజా గంగారెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, సెక్టోరియల్ ఆఫీసర్స్, వేణుగోపాల్, రమణారావు, నాగవేందర్, రమేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాకాధికారి

రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన నలంద విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థులకు ఐఐటి, ఒలంపియాడ్ కాంపిటీటివ్ బి-ఎమ్ఎటి (బోస్ అండ్ మెడికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్) పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఈ - అబ్యాస్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో 4వ తేదీ ఈ పరీక్షను నిర్వహించారు. వెంకటలక్ష్మి రాష్ట్రస్థాయి 1వ ర్యాంక్ 6వ తరగతి, కె.రిషిక 9వ ర్యాంకు 6 తరగతి, ఎస్.స్ఫూర్తి 8వ తరగతి, సిహెచ్.సహస్ర 9వ తరగతి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి 10వ ర్యాంకులు సాధించారని తెలిపారు. వీరితోపాటు 4వ తరగతి ఉజ్వల, మోక్షిత్ 5వ తరగతి, సింధూజ, సాన్విత 7వ తరగతి, హృదయశ్రీ రాష్టస్థాయి ర్యాంకులు సాదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్, కరెస్పాండంట్ ప్రసాద్ విద్యార్థులను సర్టిఫికెట్స్, మెడల్స్‌తో సన్మానించారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడానికి కారణమైన ఐఐటి, ఒలంపియాడ్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు అశోక్, సందీప్, నిఖిల, రాజశ్రీ, శారదా, సతీష్ ఉపాధ్యాయ బృందాన్ని నలంద యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్తులను సన్మానించిన పాఠశాల బృందం

15 గౌడ కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేయడం అన్యాయం

- రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బుస్సాపూర్ శంకర్

నవతెలంగాణ-ఆర్మూర్

ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో 15 మంది గౌడ కుటుంబాలను బహిష్కరించడం అమానుషమని బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుస్సాపూర్ శంకర్ అన్నారు. మంగళవారం బాల్కొండ మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకు వీడీసీల అరాచక పరిపాలన ఎక్కువ అవుతుందన్నారు. ఈ నియంతృత్వ పాలన అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గీతా కార్మికులలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరూ కలిసి జీవనాభివృద్ధి కోసం పనిచేస్తుండగా వారిని భంగం కలిగిస్తూ అవమానపరచడమే కాకుండా గ్రామం నుంచి బహిష్కరణ చేసినందున వీడీసీలపై తగిన చర్యతీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా గౌడ సోదరులు కుంకుమార్చనలో భాగంగా ఆలయంలో కూర్చొని కుంకుమార్చన చేయటానికి వచ్చారని వారిని అదే సమయంలో ఆలయం నుంచి బయటకు వెళ్లిపోవాలని ప్రేరేపించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సైదర్ శ్రీనివాస్, నరేందర్, జిల్లా కార్యదర్శి చిందకింది సంతోష్, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రెటరీ నవీన్ చారి, జిల్లా నాయకులు దాసరి రాజేష్, నల్ల మోహన్, అంకార్ గణేష్, నగర అధ్యక్షుడు చంద్రకాంత్, వడ్ల రాజేష్, ఆర్మూర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి మిస్సింగ్ కేసును చేధించిన పోలీసులు

- పోలీసులను అభినంధించిన ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి

ఇద్దరు బాలురు మిస్సింగ్ కేసును పోలీసులు 18 గంటల వ్యవధిలోనే చేధించారు. మంగళవారం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఐపీఎస్ బీర్కూర్ పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా వివరాలు వెల్లడించారు.. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఇద్దరు బాలురు సోమ వారం ఉదయం 9 గంటల నుంచి కనిపించక పోవడంతో సాయంత్రం 6 గంటలకు పిల్లల తల్లిదండ్రులు బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మిస్సింగ్ అయిన బాలుర ఆచూకీ తెలుస ుకొనుట కొరకు అన్నిరకాల సమాచారాలను సేకరిస్తూ, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కిష్టపూర్ విలేజ్‌లో బాలురను పట్టుకున్నారు. బాలు రను సురక్షితంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. మిస్సింగ్ బాలురను 18 గంటల వ్యవధిలోనే పోలీస్‌లు గుర్తించినందుకు జిల్లా ఎస్పీ అభినందించారు.



ఆలయ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయ స్వామి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పెద్ద షక్కర్గా రామ్ పటేల్‌ను డోంగ్లి సింగల్ విండో చైర్మన్ రామ్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి సింగిల్ విండో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ.. మీ హాయంలో మంచి సేవలందించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, మండల యూత్ అధ్యక్షులు హనుమంత్ యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన రామ్ పటేల్‌ను రాచూర్ గ్రామంలో రాజు పటేల్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పార్వతి బాయి శంకర్ పటేల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరాష్ సాయిలు, హనుమాన్లు స్వామి, శ్రీనివాస్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం



ఎన్ఎస్ఎస్ శిబిరంలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-కామారెడ్డి

మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ మొక్క ప్రాముఖ్యతను, అవశ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్‌లో భాగంగా గ్రామ పంచాయితీ పరిసరాలను విద్యార్థులు శుభ్రం చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కల్పన, ఏఎంసీ డైరెక్టర్ సుదర్శన్ రావు, ప్రిన్సిపాల్ విజయ కుమార్‌గౌడ్, హనుమంత రావు, వైస్ ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్ గౌడ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రవిందర్‌రెడ్డి, వెంకటేశ, విద్యార్థులు పాల్గున్నారు.

కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణాలు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని రాచూర్ గ్రామంలో 12 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి నిరుపేదలమంత ఇండ్లు మంజూరు కోసం ఎదురుచూడగా.. ఎట్టకేలకు మంజూరైనట్టు తెలిపారు. కాగా గ్రామంలో వాడవాడలో సిసి రోడ్ల నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారని తమ ఊరికి మా కోసం ఎమ్మెల్యే సకల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు గ్రామస్తులు తెలిపారు.

'నా కుమారుడికి తండ్రి బీఆర్ఎస్ నాయకుడే'

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని బీఆర్ఎస్ రైతుబంధు మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డిపై పలు ఆరోపణలు చేస్తూ అంజమ్మ అనే మహిళ మంగళవారం రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. మోహన్‌రెడ్డి, తాను సహజీవనం చేశామని, తన కుమారుడికి తండ్రి ఆయనే అని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డులో తండ్రి పేరు ఆయనదే ఉండేదని, కానీ అధికార బలంతో ఇటీవల దొంగ సర్టిఫికెట్లు చేయించి వాటిలో ఆయన పేరు బదులు వేరే వ్యక్తి పేరు చేర్చారని వాపోయారు. తనకు అధికారులు న్యాయం చేయాలని కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆమె వద్దకు వచ్చి న్యాయం చేస్తామని సముదాయించడంతో ఆందోళన విరమించారు.



మైబాపూర్ ఫార్మేషన్ రోడ్డు పరిశీలన



రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

నవతెలంగాణ-జుక్కల్

మైబాపూర్ ఫార్మేషన్ రోడ్డును ఎంపీడీవో శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. మండలంలోని మైబాపూర్ గ్రామాన్ని ఎంపిడిఓ సందర్శించి మాట్లాడుతూ.. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మిస్తున్న ఫార్మేషన్ రోడు ఎంపీడీవో క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. ఫార్మేషన్ రోడ్డు వలన గ్రామ ప్రజలకు వ్యవసాయ భూములకు వెళ్లడానికి సులువుగా ఉంటుందన్నారు. పండించే పంటలను ఇంటికి తరలించేందుకు రోడ్డు ఎంతో ఉపయోగకరంగా రైతులకు ఉంటుందని తెలిపారు. అందువలన గ్రామ ప్రజల కోరిక మేరకు ఈ ఫార్మేషన్ రోడ్డు ఉపాధి హామీ పథకంలో నిర్మించినట్టు పేర్కొన్నారు. ఎంపీడీవో వెంట ఉపాధి హామీ ఈసీ స్వామిదాస్, జీపి సెక్రెటరీ, తదితరులు ఉన్నారు.

తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నవతెలంగాణ-పోతంగల్ (కోటగిరి)

తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం కోటగిరి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తరుగు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ సమక్షంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఏముల నవీన్, మామిడి శ్రీనివాస్, కర్నె గజేందర్, పాకాల సాయిలు, ఏడ్డేడి పోశెట్టి, మామిడి సాయిప్రసాద్, కాశీరామ్, తెల్ల శ్యామ్ సుందర్, ఏలుట్ల గజేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని, గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని డిఎల్‌పిఓ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని కాచాపూర్, పెద్ద మల్లారెడ్డి, భిక్కనూర్ ఆయా గ్రామాలలో పర్యటించి పారిశుద్ధ పనులు, శానిటేషన్, కంపోస్ షెడ్, మంచినీటి ట్యాంకులు, నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించి, వేసవి కాలంలో నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి వార్షిక పరీక్షలు

నవతెలంగాణ-ఎడపల్లి

నేటి నుంచి మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలలో ఒకటవ తరగతి నుంచి 9వ తరగతి చదివే బాల బాలికలకు వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారి శివలింగ్ గాలప్ప మంగళవారం తెలిపారు. ఈనెల 17న పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 9 నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు కొనసాగితే పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
బుధవారం | ఏప్రిల్ 09, 2025 | www.navatelangana.com

మున్సిపల్ కార్పొరేషన్ సిపిఓగా శ్రీధర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ



సీపీఓను సన్మానిస్తున్న నుడా చైర్మెన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

మున్సిపల్ కార్పొరేషన్ సిపిఓ(చీఫ్ ప్లానింగ్ అధికారి)గా శ్రీధర్‌రెడ్డి నియామకమయ్యారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. మొదట నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ కలిశారు. అనంతరం నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణును ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను వేణు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేశ మహేశ్, రామర్తి గోపి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



బానోత్ సురేష్ (ఫైల్)

నవతెలంగాణ-ఏర్గట్ల

వ్యక్తి అదృశ్యమైన ఘటన ఏర్గట్ల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఏర్గట్ల ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లామ్ క్యాంప్ గ్రామానికి చెందిన బానోత్ సురేష్ (36) అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం ఈ నెల 4న నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రానికి వచ్చాడు. అప్పటి నుంచి ఆ వ్యక్తి కనిపించకపోవడంతో అతని అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వ్యక్తి ఆచూకీ తెలిస్తే ఏర్గట్ల ఎస్సై 8712659869 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ప్రమాదవశాత్తు యువకుడి మృతి

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన యువకుడు చింతకాయల శివచరణ్ (18) మతిస్థిమితం లేని కారణంగా సోమవారం ఉదయం 8 గంటలకు ఇంటి నుండి బయటికి వెళ్లాడు. స్థానిక గ్రామ చెరువులో స్నానం కోసం వెళ్లగా నీటిలో మునిగి ఊపిరాడక ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడి తండ్రి చింతకాయల రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.రజినీకాంత్ తెలిపారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ వద్ద నడుచుకుంటూ రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి (35) మృతి చెందినట్లు నిజామాబాద్ రైల్వే ఎస్‌హెచ్‌ఓ సాయిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి 10 గంటలకు నిజామాబాద్ స్టేషన్ మేనేజర్ దుర్గ ప్రసాద్ ఇచ్చిన సమాచారం ప్రకారం.. గుర్తు తెలియని 30-35 సంవత్స రాలు గల వ్యక్తి రైలు పట్టాలను దాటుతుండగా డిచ్ పల్లి రైల్వే స్టేషన్ దగ్గర గుర్తు తెలియని రైలు ఢీకొని తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడిని గుర్తించేందుకు ఎలాంటి ఆధారాలు దొరకలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తిస్తే నిజామాబాద్ రైల్వే ఎస్‌హెచ్‌ఓ సాయిరెడ్డి 8712658591 నెంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

తాగి న్యూసెన్స్ చేసిన వ్యక్తికి రెండ్రోజుల జైలు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రం నుంచి గత మూడు రోజులుగా అనవసరంగా మద్యం మత్తులో 100కు కాల్ చేసి పోలీసుల సమయాన్ని వృథా చేసిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్సై రాజశేఖర్ మంగళవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మొద్దు గంగాధర్ అనే వ్యక్తి గ్రామంలో న్యూసెన్స్ చేసినందున సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మొద్దు గంగాధర్‌కు రెండు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

మున్సిపల్‌లో పలు దుకాణాలు తనిఖీ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు నిజామాబాద్ రోడ్డు ఆర్డర్ మెస్‌లను, బేకరీలను, జ్యూస్ సెంటర్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, పరిశుభ్రత తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించినట్లు మున్సిపల్ అధికారులు మంగళవారం తెలిపారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ తనిఖీలలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ పీజీ పరీక్ష ఫీ నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్(పీజీ) ఏపీఈ/ఐఎంబిఏ/ఐపిసిహెచ్ ఆరవ, ఎనిమిదవ, పదవ సెమిస్టర్ (థియరీ, ప్రాక్టికల్) రెగ్యులర్/బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీ చెల్లింపు తేదీని కంట్రోలర్ మంగళవారం ప్రకటించారు. ఈ పరీక్షలకు చెల్లించవలసిన ఫీజు అపరాధ రుసుం లేకుండా 15-04-2025 వరకు 100 రూపాయల అపరాధ రుసుంతో తేదీ 19-04-2025 వరకు చెల్లించవచ్చునని సూచించారు.

నేడు బర్ధీపూర్‌లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని బర్దిపూర్‌లోని విద్యుత్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సిజిఆర్‌ఎఫ్-2 ఏర్పాటు చేసినట్లు విద్యుత్ డిఈ ఏ.రమేష్, ఏడిఈ ఆర్.బాలేష్ మంగళ వారం తెలిపారు. నిజామాబాద్ రూరల్, మోపాల్, సారంగాపూర్, బర్దిపూర్, జక్రాన్‌పల్లి, పడ్కల్ సెక్షన్లకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఏమైనా విద్యుత్ సమస్యలుంటే ఫిర్యాదు చేయాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమయం ఉద యం 10:30 నుంచి 1 వరకు నిర్వహిస్తున్న తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ సిజిఆర్‌ఎఫ్-2 చైర్మన్ ఎరుకల నారాయణ, అతిథులుగా కమిటీ సభ్యులు సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, సిజిఆర్‌ఎఫ్ ఫోర్త్ మెంబర్ మద్రిపల్లి రాజాగౌడ్ పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా హజ్రత్ సయ్యద్ షా అబుల్ ఫతే బందగి ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని చారిత్రాత్మక హజరత్ సయ్యద్ షా అబుల్ ఫత్తే బందగి బాద్ షా ఖాద్రీ రహముతుల్లాలేహ దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దర్గాకు గుసులే షరీఫ్, మహిఫిలే నాత్, తిలావతే ఖురాన్ పఠనంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కాగా, వంశపారంపర్య సజ్జాద్ ఏ నషీన్ ముతావల్లి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ సభ్యుడైన అబుల్ ఫతే సయ్యద్ బందగీ బాద్‌షా రియాజ్ ఖాద్రీ దర్గా షరీఫ్‌కు (సందల్) గంధంను భక్తిశ్రద్ధలతో మండల కేంద్రంలోని పురవీధుల మీదుగా ఊరేగింపుగా తీసుకొచ్చి దర్గాలో సమర్పించారు. అనంతరం దర్గా షరీఫ్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉర్సు ఉత్సవాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి అనే అంశంపై అధిక దృష్టి కేంద్రీకరించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆరోగ్యకరమైన జీవనశైలి అనే అంశంపై అధిక దృష్టి కేంద్రీకరించాలని ఇందల్‌వాయి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం పోషణ పక్షం పోషన్ అభియాన్‌లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్‌వాయి పరిధిలోని గన్నారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం ప్రారంభ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ సుశాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరెడ్డి, ఆనంద్, మాత శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ శోభ, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు, పుష్ప, గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సంజీవయ్య కాలనీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ గుడి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముత్యాలు, కారిపే గుండజీ శ్రీనివాస్, మురళి, బొట్టు వెంకటేష్, బిజెపి మండల అధ్యక్షులు రాజు, సహదేవ్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని

తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దు

- ఎస్ఎఫ్ఐ డిమాండ్
- తెలంగాణ యూనివర్సిటీ 6వ మహాసభ
- నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా జీషణ్, జె.శివ ఎన్నిక



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి



జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయొద్దని, దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ 6వ మహాసభను వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలోని సెమినార్ హాల్లో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షుడు జెండాను ఆవిష్కరించి సీతారాం ఏచూరికి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలకు పెద్దపీట వేస్తానని రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చినప్పటికి ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. వెంటనే తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీసారి తెలంగాణ యూనివర్సిటీకి తక్కువ నిధులు కేటాయించడం దారుణమన్నారు. యూనివర్సిటీలో అనేక సమస్యలున్నాయని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వం విఫలం చెందుతుందని ఆరోపించారు. అనంతరం 15 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఇదే నూతన కమిటీ..

యూనివర్సిటీ నూతన కార్యదర్శిగా జె.శివ నూతన అధ్యక్షుడిగా జీషణ్, యూనివర్సిటీ ఆఫీస్ బేరర్స్‌గా నాగేంద్ర, నిరంజన్, సంధ్య, ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. తెలంగాణ యూనివర్సిటీలో రానున్న రోజుల్లో మరింత విద్యార్థి ఉద్య మాన్ని బలోపేతం చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తామని శివ పేర్కొన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి అనేక తీర్మానాలు చేసి ఆమోదం తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీలో ఇంజ నీరింగ్ కళాశాల, ప్లేస్మెంట్స్, మహిళా విద్యార్థులకు అదనంగా హాస్టల్, తీర్మానాలు చేశారు. నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, కమిటీ సభ్యులు సంతోష్, కొండల్ పాల్గొన్నారు.

ఘనంగా మానాల జన్మదిన వేడుకలు



మెండోర : మానాల జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మెండోర : వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోత్తింటి ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సహకార సంఘం కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కొత్తింటి ముత్యంరెడ్డి మాట్లాడుతూ.. మానాల మోహన్‌రెడ్డి ఇలాగే ప్రజలకు మరెన్నో సేవలు చేస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండోజి రవి, సామ నరేష్, సామ దిలీప్, దాసరి మూర్తి, వెంచిర్యాల్ పెద్ద రాజేశ్వర్, బంగ్ల గంగారెడ్డి, పటేల్ నవీన్, గుర్రం రమేష్, గుర్రం శ్రీనివాస్, నోముల రాజన్న, గుంటి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో..

కంఠేశ్వర్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి (స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ యూనియన్ లిమిటెడ్ చైర్మన్) పుట్టినరోజు సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరద బట్టు వేణు రాజ్ ఆధ్వర్యంలో శంభుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, మల్లిక, అపర్ణ, బీసీ సెల్ అధ్యక్షులు రాజ నరేంద్ర గౌడ్, మాజీ కార్పొరేటర్ కేశ మహేష్ తదితరులతో కలిసి జిల్లా కాంగ్రెస్ భవన్‌లో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రామర్తి గోపి, వరదబట్టు వేణు రాజు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్ : డీసీసీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మెన్ మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రయివేటు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందా రవి, కొమ్ముల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు ధనుష్ యాదవ్, శ్రీకాంత్, సుభాష్, అబ్రార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్, డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆడేం గంగాప్రసాద్, కొరిపెల్లి లింగారెడ్డి, గుల్లే రాజేశ్వర్, రవిరెడ్డి, రేండ్ల రమేష్, రోక్కెడ సంజీవ్, మునీర్, బాలే శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, సున్నపు అంజయ్య, దొబ్బల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

'మ్యాట్రిక్స్ ది క్వశ్చన్' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-వర్ని

పాఠశాలలోని విద్యార్థులు కేవలం చదువులలో మార్కుల వేటలోనే నిమగ్నమవుతున్నారని, అలాంటి సందర్భంలో ప్రయివేట్ పాఠశాల మ్యాట్రిక్స్ థి క్వశ్చన్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం అభినందనీయమని ఎంఈఓ సాయన్న అన్నారు. మంగళవారం వర్ని మండల కేంద్రంలో గల మ్యాట్రిక్స్ ప్రయివేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినీలు పాఠశాలలో జరిగిన పలు పాఠ్య బోధనలు, అంశాలు, విద్యార్థులు రచించిన కవితలు, కథలతో కూడిన "మ్యాట్రిక్స్ ది క్వశ్చన్" (అన్వేషణ) పేరుతో పుస్తకాన్ని ఆవిష్కరించారు. అతిథులుగా కవి కాసార్ల నరేష్‌రావు, డా.వరప్రసాద్, ఎంఈవో సాయన్న, పాఠశాల డైరెక్టర్ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాసార్ల నరేష్ రావు (కవి) మాట్లాడుతూ.. మ్యాట్రిక్స్ పాఠశాల విద్యార్థులు పుస్తకంలో ఇంత మంచి కవితలు, కథలు, ప్రకృతి వాతావరణంపై రచనలు చేసి పుస్తకంగా సమాజానికి అందిస్తున్నారంటే మ్యాట్రిక్స్ అంటే మార్పులు అనేలా ఉందని అన్నారు. పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులను ఇంత చైతన్యవంతులుగా చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నవీన్ మాట్లాడుతూ ఒకే చదువు కాకుండా ఆనాటి కాలంలో ఉండేవి, నేటి కాలంలో విద్యార్థులు నేర్చుకోలేనివి తమ పాఠశాల ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి

జైబాపు, జై భీమ్, జై సంవిధాన్



డిచ్‌పల్లి : అమృతపూర్‌లో పాదయాత్ర..



భీంగల్ మండలంలో..

నవతెలంగాణ-డిచ్‌పల్లి/భీంగల్‌రూరల్

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకో వడానికి రాహుల్ గాంధీ జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ ప్రీతం, మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్ అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశానుసారం మంగళవారం డిచ్‌పల్లి మండలంలోని అమృతపూర్ గ్రామంలో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ పాద యాత్రలో పాల్గొని గ్రామంలోని వాడవాడలా కలియ తిరుగుతూ కరపత్రాలు అందజేశారు.

అనంతరం గ్రామాలలో ఉన్న మహనీయుల విగ్రహాలకు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ ప్రీతం, మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్ మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో చైర్మన్ చింత శ్రీనివాసరెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ దండుగుల సాయిలు, దర్మగౌడ్, రైతు విభాగం అధ్యక్షుడు సాయరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవకర్ణ, సొసైటీ వైస్ చైర్మన్ నవీన్, గ్రామ అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు పవన్ కుమార్, గంగాధర్‌గౌడ్, రాజేశ్వర్, శ్రీను, భాస్కర్, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

భీంగల్‌రూరల్ : ఏఐసిసి పీసీసీ ఆదేశాల మేరకు మండలంలోని పురాణిపేట్, బాబా నగర్, దేవక్కపేట్, కారేపల్లి, దేవన్‌పల్లి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ 4వ రోజు పాదయాత్రలో భాగంగా మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాదయాత్ర నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, కార్యదర్శి బొజాగౌడ్, ఎస్సీ సెల్ అనంతరావు, బీసీ సెల్ కొరాడి రాజు, మండల ఉపాధ్యక్షులు జీవన్, దొనకంటి కిషన్, మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్, సర్పంచ్ అరవింద్, అనంతరావు, కల్పన, చరణ్‌గౌడ్, వాకా మహేష్, పల్లె శేఖర్, లింబాద్రి, వసంత, రాజు, సురేష్, పిట్ల శ్రీను, సాగర్, శివ క్రాంతి, సురేష్, రమేష్ జాన్సన్, శ్రీను, కల్పన, కిస్టోడ బాబన్న, మహేష్, అవినాష్, ఏశాల కృష్ణ, బొర్రన్న, రాజేందర్, రాగుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా జర్నలిస్టులు హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం

- నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల



జిల్లా ప్రధాన న్యాయమూర్తిని సన్మానిస్తున్న మహిళా జర్నలిస్టులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మహిళ జర్నలిస్టుల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వ హించడం అభినందనీ యమని నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. మంగళవారం నగరంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో జిల్లా మహిళా జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి సునీత కుంచాల, నుడా చైర్మన్ కేశ వేణు, మాజీ మేయర్ నీతూకిరణ్ హాజరయ్యారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ.. జర్నలిజం వృత్తిలోకి మహిళలు రావడం గొప్ప విషయమని, మగవారితో సమానంగా మహిళా జర్నలిస్టులు పనిచేయడంతో పాటు ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. జిల్లా మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ నుండి ఇక మునుముందు కూడా ఎన్నో కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ. నిజామాబాదు జిల్లా మహిళ జర్నలిస్ట్ అసోసియేషన్ స్థాపిం చడం నిర్విఘ్నంగా మొదటి సంవత్సరం పూర్తిచేయడం ఎంతో ఆనందదా యకమన్నారు. మాజీ మేయర్ నీతూ కిరణ్ మాట్లాడుతూ.. ఈ రోజుల్లో వాళ్ళ గురించి వల్లే ఆలోచించడం తప్ప ఇతరుల గురించి ఆలోచించరని.. అలాంటిది తన తోటి జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా మెచ్చుకోదగిన విషయం అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరు హెల్త్ చెకప్ చేయించుకున్నారు. మనోరమ ఆసుపత్రి వైద్యులు కట్ట నర్సింహా న్యూరో సర్జన్, హరి కృష్ణ రెడ్డి కిడ్నీ స్పెషలిస్ట్, శ్రీకాంత్ కార్డియాలజిస్ట్, శ్రీనివాస్ యూరాలజీ, ఆదిత్య ఆర్థో సర్జిం, హితేష్ కుమార్ డయాబెటిస్, విశ్వనాథ్ జనరల్, కృష్ణమూర్తి కంటి నిపుణుల స్పెషలిస్ట్ అధునాతన పరికరాలతో డాక్టర్స్ ఈ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఇందుకు అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులను డాక్టర్లను, సీనియర్ జర్నలిస్టులను సన్మానించారు. ఈ జిల్లా ఉమెన్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు బైస సంగీత, కార్యదర్శులు అనిత, ఆశ్ర, సభ్యులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయురాలి ఉద్యోగ విరమణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలంలోని లక్కోరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు మీసాల జయంతి ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవానందం, నరసింహారావు ఆధ్వర్యంలో మండల శాఖ కార్యవర్గ సభ్యులు ఉద్యోగ విరమణ చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు జయంతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యాయామ ఉపాధ్యాయురాలు జయంతి 38 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారన్నారు. ఎక్కడ పనిచేసిన వారు అంకితభావంతో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించారని కొనియాడారు. వారి ఉద్యోగ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి రిటైర్మెంట్ జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రేణుక, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లీశ్వరి రాజన్న, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీహరి చరణ్, అంబుజారాణి, దేవరాజ్, గంగాధర్, ఉపాధ్యక్షులు రాజేందర్‌గౌడ్, రాజేంద్ర, రామన్నపేట్ ప్రధానోపాధ్యాయులు శివాజీ, ఉపాధ్యాయులు శ్రీకాంత్, మనోహర్, దేవ సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-ముప్కాల్

రెంజర్ల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.50 లక్షల రూపాయలు మంజూరు కావడంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యంరెడ్డి తోటి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకు లతో కలిసి పనులను ప్రారంభించారు. సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపు విషయంలో విశేష కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీ డెలిగేట్ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, బుల్లెట్ రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగంపేట్ గంగాధర్, సంజీవ్, సుశాంత్, సాగర్, నవీన్, ప్రశాంత్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన సంగెం చిన్న రాజన్నకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ ఇంఛార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారాం, ఏట్టెం మహేష్, మల్కాన్న, ధనుష్ యాదవ్, రామకృష్ణ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో ఉమలతను కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్‌గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ పశుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు సత్యనారాయణ, రావుఫ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ఈ నెల 14న తెలంగాణ ప్రభుత్వ సూచన మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు పేర్కొన్నారు. మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్.ప్రవీణ్ మామిడాల, ఎస్సీ సెల్ డైరెక్టర్ డా.వాణి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంట చంద్రశేఖర్‌తో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్- ఛాన్సలర్ మాట్లాడుతూ.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత దేశ చరిత్రలో ఒక స్మారక వ్యక్తిగా, భారత రాజ్యాంగ శిల్పిగా, అణగారిన కులాల, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తుది వరకు పోరాటం చేసిన వ్యక్తిగా భారత సమాజం గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. అంబేద్కర్ చేసిన అపారమైన కృషిని స్మరిస్తూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న భారతదేశంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.త్వరలో జరగబోయే ఈ కార్యక్రమంలో కీలక ఉపన్యాసం చేయడానికి మాజీ తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ లింబాద్రి హాజరవుతున్నారని పేర్కొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



భిక్కనూర్ :కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్/సదాశివనగర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ రాజాగౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇం ద్రకరణ్ రెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పెద్ద మల్లారెడ్డి, కంచర్ల, ఇసన్నపల్లి, భాగిర్థిపల్లి గ్రామాల సొసైటీ పరిధిలోని రైతులు రబి సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి నట్టు తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపో వద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మ న్ స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, వ్యవ సాయ అధికారి శోభ, ఏఈఓ లతా, మానిటరింగ్ ఆఫీ సర్ సురేష్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సీఈవో మోహన్‌గౌడ్, డైరెక్టర్లు, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను చైర్మన్ కమలాకర్ రావు ప్రారంభించారు. మంగళవారం తిర్మన్‌పల్లి, సదాశివనగర్ గ్రామంలో దొడ్డు రకం, సన్న రకం, ఏ గ్రేడుకు రూ.2320, బి గ్రేడుకు రూ.2300 సన్న రకం వడ్లకు భోనస్ 500 రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ్యా నాయక్, తాజా మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, తిర్మన్‌పల్లి విడిసి చైర్మన్ మధుసుదన్ రావు, డైరెక్టర్‌లు జి.బాల్‌రెడ్డి, జి.నర్సా రెడ్డి, బాబయ్య, మధుసూదన్ రావు, యం.వెంకట్‌రెడ్డి, రాజయ్య, క్లస్టర్ అధికారి లక్ష్మణ్ వ్యవసాయ అధికారి ప్రజాపతి, ఏఈఓ కవిత, సీఈవో విగ్నేష్‌గౌడ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-సదాశివనగర్

జిల్లాలోని అమృత గ్రాండ్ హెూటల్‌లో 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. నాటి తీపి గుర్తులు అల్లరి చేసిన సన్నివేశాలు గుర్తు చేసుకోవడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయ బృందం ప్రశంసించారు. ఇలాగే అందరూ ఒక్కటిగా ఉండి మీ ఐక్యతను చాటాలని, ఇంకా ఉన్నత స్థాయిలో ఉండాలని ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో నాటి ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఐసిడిఎస్ భీంగల్ సిడిపిఓ స్వర్ణలత
- కోనాపూర్‌లో పోషణ పక్షం కార్యక్రమం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అంగన్వాడీ కేంద్రాలను లబ్ధిదారులు సద్విని యోగం చేసుకోవాలని ఐసిడిఎస్ భీంగల్ సిడిపిఓ స్వర్ణలత అన్నారు. మంగళవారం మండలంలోని కోనా పూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఏప్రిల్ 8 నుంచి 22వ తేదీ వరకు పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవాలని తద్వారా పోషకాహారం లభించి ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, లబ్ధిదారులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో లభించే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లలు శారీరకంగా, దృఢంగా ఉంటారన్నారు. పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. గర్భిణులు పోషకాలు అందేలా ఏయే ఆహారం తీసుకోవాలో వివరించారు. గర్భిణులుగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ మండల పర్యవేక్షకురాలు గంగాహంస, అంగన్వాడీ టీచర్లు లావణ్య, నీలా, ఆయాలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్ పవర్ ఏజెన్సీల ఆగడాలు



- పీఎఫ్ డబ్బులు ఎగ్గొట్టిన శ్రీ మిత్ర మ్యాన్ పవర్ ఏజెన్సీ
- వేతనాలు చెల్లించని, ఆర్డర్ కాపీ ఇవ్వని వీరభద్ర మ్యాన్ పవర్ ఏజెన్సీ

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలో మ్యాన్ పవర్ ఏజెన్సీల ఆగడాలు రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతున్నాయి.. నిన్న, మొన్నటి వరకు సిరి ఏజెన్సీ పీఎఫ్ డబ్బులు చెల్లించకుండా కార్మికులను ఇబ్బంది పెడుతోందని నవతెలంగాణలో కథనం ప్రచురించింది. మూడు రోజులు గడవక ముందే మరో రెండు ఏజెన్సీల తీరు తెరకెక్కింది. శ్రీ మిత్ర మ్యాన్ పవర్ ఏజెన్సీలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు వేతనాలు ఇచ్చి, పీఎఫ్ డబ్బులు మాత్రం గత సంవత్సర కాలంగా ఇవ్వలేదు. ఒక్కొక్కరికి ఒక్కొక్క రకంగా వేతనాలు ఇచ్చినట్టు సమాచారం.

శ్రీ మిత్ర ఏజెన్సీ 8 నెలల క్రితం వరకు కొనసాగగా, అప్పటినుంచి వీరభద్ర మ్యాన్ పవర్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు విధులు నిర్వహిస్తున్నారు. ఈ వీరభద్ర ఏజెన్సీ మాత్రం పీఎఫ్ డబ్బులు ప్రస్తుతం చెల్లిస్తుంది కానీ మూడు నెలలుగా ఏఎన్ఎంలకు వేతనాలు ఇవ్వడం లేదు. దీంతో ఏఎన్ఎంలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. 8 నెలలు గడుస్తున్నా వీరికి ఇప్పటివరకు ఆర్డర్ కాపీలు ఇవ్వలేదు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ లకు వినతి పత్రం మంగళవారం అందజేశారు.

కార్మికులకు అన్యాయం చేసిన మ్యాన్ పవర్ ఏజెన్సీలపై కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి..



కార్మికులతో పనులు చేయించుకుని వారికి వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు చెల్లించని మ్యాన్ పవర్ ఏజెన్సీలపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర అన్నారు. అసలే వారు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల విధులు నిర్వహిస్తున్నారు. పభుత్వం నుంచి వేతనాలు వచ్చిన ఈ ఏజెన్సీలు మాత్రం కార్మికులకు పిఎఫ్ డబ్బులు, వేతనాలు చెల్లించక ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కార్మికులను ఇబ్బంది చేస్తున్న మ్యాన్ పవర్ ఏజెన్సీలపై ఫిర్యాదు రాగానే జిల్లా కలెక్టర్ ఆ సంబంధిత ఏజెన్సీలను రద్దు చేయాలి.

- సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

రసవత్తరంగా కుస్తీ పోటీలు

తలపడిన మహిళ మల్లయోధులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ (పాత గడి) ఆవరణలో నిర్వహించిన కుస్తీ పోటీలలో మహారాష్ట్ర, నాందేడ్, కర్ణాటకతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని మహిళల మల్ల యోధులు. పురుష మల్లయోధుల కుస్తీ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండే చిన్నారుల 50 రూపాయలతో ప్రారంభమైన కుస్తీ పోటీల మల్ల యోధులు నువ్వా నేనా రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలలో మహారాష్ట్రలోని నాసిక్, లాతూర్ మల్లయోధులు, జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పెద్ద కొడప్గల్, బాన్సువాడ డివిజన్ పరిధిలోని మండలాల మల్లయోధులతోపాటు అంతర్ జిల్లా సంగారెడ్డిలోని నారాయణఖేడ్, సిర్గాపూర్, కల్హేర్, కంగ్టి మండలాల మల్ల యోధులు పాల్గొని హెూరాహెూరీగా కుస్తీ పోటీలలో తలపడ్డారు. కార్యక్రమంలో కుస్తీ పోటీల నిర్వాహకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు



కుస్తీ పోటీల్లో పాల్గొన్న మహిళ మల్లయోధులు

రేపు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నవతెలంగాణ-లింగంపేట్/గాంధారి

మంలంలో విద్యుత్ కార్యాలయంలో గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సిజిఆర్ఎఫ్-2 ఏర్పాటు చేసినట్టు విద్యుత్ డిఈ విజయ సారథి, ఏడిఈ మల్లేష్ మంగళవారం తెలిపారు. మండలంలోని లింగంపేట్, శెట్‌పల్లి, సంగారెడ్డి, గాంధారి, సర్వాపూర్ సెక్షన్లకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగించుకోవాలని కోరారు.

గాంధారి : మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో సిజిఆర్ఎఫ్ విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక గురువారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని ఏడీ చికోటి మల్లేశం మంగళవారం తెలిపారు. లింగంపేట్, గాంధారి, సర్వపూర్, శెట్పల్లి సంగారెడ్డి సెక్షన్‌లో గల విధ్యుత్ వినియోగదరులు ఏదైనా సమస్య ఉంటే పాష్కరించుకోవచ్చని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ ముగింపు వేడుకలు



విద్యార్థులను సర్టిఫికెట్‌లు అందజేత

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మర్కల్ విద్యార్థులు మర్కల్ గ్రామంలో ఏప్రిల్ 2 నుంచి 8 వరకు ఎన్ఎస్ఎస్ వేసవికాల శిబిరాన్ని నిర్వహించారు. సమాజ సేవ, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఆరవ రోజు శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.చంద్రకళ లయన్స్ క్లబ్ సహకారంతో గ్రామంలో నిర్వహించిన కంటి చికిత్స శిబిరంలో గ్రామస్తులు పాల్గొన్నారు. వందమందికిపైగా సమగ్ర కంటి పరీక్షలు చేయించుకొని, కళ్లద్దాలు, చుక్కల మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శోభరాణి మాట్లాడుతూ.. సమాజసేవే మనందరి లక్ష్యం కావాలని ఆకాంక్షించారు. వేసవి శిబిరాన్ని చక్కగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌ను, సభ్యులను, విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. మంగళవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్.మీనా గ్రామ సెక్రెటరీ స్రవంతి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా రేషన్ కార్డు సర్వే చేయాలి

- ఎంఆర్ఓ శివప్రసాద్



నవతెలంగాణ-భిక్కనూర్

తప్పులు లేకుండా రేషన్ కార్డు సర్వే చేయాలని ఎంఆర్ఓ శివప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో కార్యదర్శుల చేత రేషన్ కార్డు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. రేషన్ కార్డుల సర్వే కార్యక్రమాన్ని డిఎల్‌పిఓ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ శివప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల ప్రకారం గ్రామాలలో మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించనున్నట్టు తెలిపారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయడం, రేషన్ కార్డ్ సపరేట్ చేయడం వంటి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు సర్వే నిర్వహిస్తున్న కార్యదర్శులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

పనులు వేగంగా చేపట్టాలి

- ఎమ్మెల్యే మదన్మోహన్రావు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

పనులు వేగంగా చేపట్టాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణ ప్రజలను ఎన్నేళ్లుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన అమృత్ 2.0 పథకం కింద రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టిన తాగునీటి సరఫరా పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టు పనుల పురోగతి, నాణ్యతపై సమగ్రమైన వివరాలను ఏఈఈ, డిఈ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత పట్టణంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కురుమ సాయిబాబా, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, జడటిసి ఉష గౌడ్, మాజీ జెడ్పిటిసి గయాజుద్దీన్, సీనియర్ నాయకులు సంతోష్ కుమార్, వినోద్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శెట్టిపల్లి, ఐలాపూర్, బాణాపూర్, కోర్పోల్, ఎక్కపల్లి, తాండా, భవానిపేట్ గ్రామాలలో మండల మహిళ సమైక్య ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ఎదుగుదలతో పాటు కోటీశ్వరులను చేయాలని, పురుషులతో వ్యాపారంగంలో పోటీ పడాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాల బాధ్యతను అప్పగించిందన్నారు. సక్రమంగా పనిచేసుకొని సంఘాలు బలోపేతనం కావాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేందర్ ఐకెపి ఏపిఎం శ్రీనివాస్, ఎంపీడీవో నరేష్, మండల అధ్యక్షులు బూర నారాగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, గోపాల్ పోల్ సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనార్టీ సెల్ రఫీయొద్దీన్, మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్రోజ్, మాజీ మండల అధ్యక్షులు ఎల్లమయ్య, మాజీ ఎంపిటిసి ఏదుల్ దురిశెట్టి, అశోక్ బైరయ్య, మాజీ యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు, సలీం గులాం, ఐకెపి సంఘాల మహిళలు, సీసీలు మెహర్, సప్న, శ్రావణ్, గంగరాజు, పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత

ఉపాధి హామీ పనులు పరిశీలన

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. మండలంలోని ఎల్లారం, ముస్తాపూర్, గాంధీనగర్ గ్రామాల్లో ఊర చెరువుల్లో జరుగుతున్నటువంటి ఉపాధి పనుల వద్దకు వెళ్లి పనులను పరిశీలించారు. కూలీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే కూలీలు పని ప్రదేశాలకు చేరుకోవాలని సూచించారు. ఈయన వెంట ఎంపీఓ మలహరి, క్షేత్ర సహాయకులు సాయన్న, ఉపాధి కూలీలు ఉన్నారు.

స్వాముల పల్లకి సేవ

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో హనుమాన్ స్వాములు పల్లకి సేవ మంగళవారం నిర్వహించారు. మంగళవారం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తి పాటల తో వెళ్తున్న పల్లకితో మొక్కులు తీసుకు న్నారు. కార్యక్రమంలో ముదాం దత్తాత్రే య స్వామి, అజయ్‌రావు స్వామి, బాలాజీరావు స్వామి, డి.రాములు స్వామి, మాలాదారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

నవతెలంగాణ-తాడ్వాయి/నిజాంసాగర్/దోమకొండ

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేమీకలాన్, ఎర్రపహడ్ గ్రామాల్లో రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తూ పరిరక్షణ యాత్ర చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలోని వీధుల గుండా అవగాహన కల్పిస్తూ పాదయాత్ర చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం భారత రాజ్యాంగ ప్రజా స్వామ్య స్థిరత్వాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని. కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందనికాంగ్రెస్ పార్టీ నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి నియోజకవర్గ ఎస్ఎస్సి అధ్యక్షులు గైని శివాజీ, మహమ్మద్ షౌకత్ అలీ, శ్యామ్ రావు , లక్ష్మణ చారి, మేకల రాజు, ఏ మోహన్ రెడ్డి, టి మోహన్ రెడ్డి, గైని రాజలింగం, పులి ప్రభాకర్, పుట్ట రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి: పరిరక్షణ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



నిజాంసాగర్‌లో...

నిజాంసాగర్ : రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను కాపాడుకుందామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. మండలంలోని గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ జై బాపు, జై భీమ్, జై సంవిధన్ నినాదంతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అంతం చేసే విధంగా వ్యవహరిస్తున్నందున ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం గురించి తెలుసుకొని రాజ్యాంగం పట్ల అవగాహన ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్, ప్రజాపండరి, బుడిమే మైసయ్య, బుడిమే శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, గూల దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం దోమకొండ మండలంలోని అంబరిపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.